రాజకీయాలు అందరూ చేస్తారు... కానీ నిఖార్సైన.. నిబద్ధతత కలిగిన నేతగా కొందరు మాత్రమే పేరుప్రఖ్యాతలు సంపాదించుకుంటారు.. తమ స్వలాభం కోసం.. పూటకో రంగు జెండాలను మార్చే నాయకులున్న ఈ కాలంలో.. తాను నమ్మిన సిద్ధాంతం కోసం.. ఊహ తెలిసిన నాటి నుంచే హస్తం పార్టీపై అమితమైన మక్కువ పెంచుకుని నాట నుంచి దాదాపు మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం నిష్కల్మష కృషి చేస్తున్నారాయన. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తేవాలన్న లక్ష్యంతో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపులో తనదైన పాత్ర పోషిస్తూ.. పాల్వంచ ప్రాంతంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఇంతకీ ఆయన ఎవరో కాదు ప్రస్తుతం **పాల్వంచ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షునిగా పనిచేస్తున్న ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ నూకల రంగారావు.**

శామ్, నవంబర్27(కెరటం ప్రతినిధి)

# ఆణిముత్యం లాంటోడు..
# రంగారావు..
## నమ్మిన సిద్ధాంతమే ఆయన దిక్సూచీ..



### నమ్ముకున్న వారు హ్యాండిచ్చినా హస్తాన్ని వదలని విక్రమార్కుడు..

నేటి రాజకీయాల్లో ఆయనో ఆణిముత్యం లాంటోడు. రాజకీయాల్లో చిన్నపాటి పదవి వస్తేనే చాలు ఎన్నికల సమయాల్లో దాన్ని అడ్డం పెట్టుకుని తరతరాలకు సరిపడా ఆస్తులు కూడబెట్టుకుంటున్న ఈ రోజుల్లో నిఖార్సయిన ప్రజానేతగా గుర్తింపు పొందారు ఆయన. పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో పుట్టి పెరిగిన విద్యార్థి ప్రాయంలోనే కాంగ్రెస్ పార్టీపై ఉన్న అమితమైన అభిమానంతో ఎన్ఎస్ యూఐ టౌన్ అధ్యక్షునిగా ఉద్యమ బావుటా ఎగురవేశారు. అదే ఉద్యమ స్ఫూర్తితో కొత్తగూడెం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు దాదాపు మూడు దశాబ్దాల నుంచి శ్రమిస్తూనే ఉన్నారు. అయితే ఇటీవల చోటుచేసుకున్న కొన్ని రాజకీయా పరిణామాల నేపథ్యంలో నూకల రంగారావు నమ్ముకున్న నాయకుడితో పాటు ఇతర అనుచరులంతా కాంగ్రెస్ పార్టీని వీడి ఇతర పార్టీలో చేరారు. కానీ ఆయన మాత్రం తన చిన్ననాడు ఏదైనా ఒక సిద్ధాంతానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీలో పనిచేశారో.. తన చివరి శ్వాస వరకు ఇదే పార్టీలో కొనసాగాలని నిశ్చయించుకుని ఎవరు ఎటు వెళ్లినా తాను మాత్రం కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ.. నిబద్దత కలిగిన నేతగా ప్రసిద్ధికెక్కారు.



### పార్టీలో అపరచాణిక్యుడిలా అడుగులు... కార్యకర్తల్లో జోష్...

క్రీయాశీలక రాజకీయాల్లోకి వచ్చిన అనతికాలంలోనే అపరచాణిక్యుడిలా అవతరించారు నూకల రంగారావు. రాజకీయంగా, సామాజికంగా ఎంతో చైతన్యం కలిగిన కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచలో తన ప్రత్యేక మార్క్‌తో తన కమిటెడ్ రాజకీయాలను నెరుపుతూ తారాజువ్వలా దూసుకుపోతున్నారు. రాజకీయాలంటే సాంప్రదాయాలు కావనీ.. నిత్యం ప్రజలతో కలిసి ఉండి.. వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడంలో ఉన్న ఆనందమే అసలైన కిక్ ఉందని నూకల రంగారావు నిరూపిస్తున్నారు. ఇదే క్రమంలో తనకు కలిసివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని తనదైన శైలిలో పార్టీని నమ్ముకున్న వారిని కాపాడుకుంటూ... ఇతర కారణాల చేత పార్టీకి దూరమైన వారిని తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తూ.. తన ప్రత్యేకత సాధిస్తున్నారు.

### కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గెలుపునకు నిర్విరమంగా శ్రమిస్తున్న నూకల..

కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేసుకొని కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను ఒక తాటిపై నడిపించుకుంటూ.. కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గెలుపునకు నిర్విరమంగా శ్రమిస్తున్న నూకల

- **నమ్ముకున్న వారు హ్యాండిచ్చినా హస్తాన్ని వదలని విక్రమార్కుడు..**
- **మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం నిష్కల్మష కృషి**
- **నూనూగు మీసాల ప్రాయంలో ఎన్ఎస్‌యూఐ నేతగా సేవలు...**
- **కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గెలుపునకు నిర్విరమంగా శ్రమిస్తున్న నూకల**
- **కాంగ్రెస్ పార్టీలోనూ కొత్త జోష్ నింపుతున్న నూకల**

రంగారావు. చిన్న నాటి నుంచే నూకల రంగారావు రాజకీయాలను ఒంటపట్టించుకుని తాను ఇంటర్ చదువుకునే రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఎన్ఎస్‌యూఐలో చేరి పట్టణ అధ్యక్షునిగా పనిచేశారు. నిరంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సత్సంబంధాలు నెరిపి.. రాజకీయ, సామాజిక అంశాలపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాలను తెలుసుకుంటూ నూనూగు మీసాల ప్రాయంలోనే నాయకునిగా రాటుతేలాడు. నాటి నుంచి నేటి వరకు ఎంతో అనుభవాన్ని కూడగట్టుకుని ఎంతో మంది కార్యకర్తలకు బాసటగా నిలుస్తూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్న సంకల్పంతో అడుగులు వేస్తున్నారు నూకల రంగారావు.

